BHARATH SAMACHAR DIGITAL

26, నవంబర్ 2025, బుధవారం | భారత్ సమాచార్

# ఆదోని జిల్లా సాధన ఉద్యమానికి టీడీపీ మద్దతు



**భారత్ సమాచార్.నెట్, కర్నూలు**: ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప మద్దతు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఆలూరు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతితో కలిసి వారు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ.. ఆదోని డివిజన్‌లోని ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నేతలు కలిసి వస్తే, వారందరినీ ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లే బాధ్యత తనదేనన్నారు. పి.డి.ఎస్.ఒ. విద్యార్థులు చేపట్టిన జిల్లా ఉద్యమానికి కూడా టీడీపీ మద్దతు ప్రకటించింది. తిక్కారెడ్డి విద్యార్థులతో మాట్లాడి, జిల్లా కోసం చేస్తున్న ప్రయత్నాలను వివరించడంతో వారు తమ ఆందోళనను విరమించారు.

© 2025 Bharath Samachar